

ట్రాఫిక్ పోలీసులు, పారిశ్రామిక రక్షణ సంఘం విడుదల చేసిన వివరాలమీద్టి ప్రతి 22 మందిలోను పగటివ ఒకరైన తన జీవితంలో అమవక్రతిలో చేరక తప్పని ప్రమాదంలో చిక్కుకుంటారని తెలుస్తోంది. ఒకవేళ మీరే ఆ దురదృష్టవశికులైతే అది దుఃఖభరితం కాకుండా చూడండి. అర్థికంగా అందుకు స్థిరపడండి.

ఎన్ బి పాక్ న్యూఇండియా అన్యూరెన్స్ కంపెనీ, యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్‌న్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లు మీకు ఒక అపూర్వావకాశం ఇస్తున్నవి.రూ 12,000/- వరకు ప్రమాదాలమంచి రక్షణకు బీమా చేసుకోండి.

మీరు చేయవలసినది ఎన్‌బిపాక్ బీమా డిపాజిట్ స్కీములో పెట్టుబడి పెట్టుటకి అర్హులో మీ ప్రీమియం చెల్లిస్తుంది. మిగిలినది మీరు. మీకు లాభం కలుగు తారో కాని నష్టపోతారు. ఎన్ బి పాక్ క్రాంతిని శీఘ్రగతి కుక్కవేయండి.

బీమా డిపాజిట్ స్కీము

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

ది న్యూ ఇండియా అన్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్

ది యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్‌న్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్

పోలియో వ్యాధి

రామభద్రయ్య ఆ ఊళ్ళో పెద్దపాక దగ్గ మోతుబరుల్లో ఒకరు. అది ఊరనడం కంటె పల్లె అనటే బాగుంటుందేమో, దాదాపు పందిరి ఉన్న ఆ ఊరికి గట్టి రహదారి కూడ లేదు. ఇక అనుపతి అంటారా మూడు కోసులు నడిచివెడితేగాని పంచాయితీ వారి దిగ్బాసుపతి బోర్డు కనిపించదు.

రామభద్రయ్య ఏకైక వంశాంకుర స్వరాజ్యలక్ష్మి, కలిగినంటే పిల్లవాడ తో సారాంశంగా పెరిగింది. అంతేగాక కోరిన కట్నం ఇచ్చి ఇంజనీరును అల్లునిగా తెచ్చుకున్నాడు రామభద్రయ్య. సూడిది తిప్పితిరిగులువురిటికిపుట్టినంటికిపెట్టారు రామభద్రయ్య దంపతులు కుమార్తెను. మనమాలకు నిండగానే గుమ్మడిపండు లాంటి మగబిడ్డను కన్నది స్వరాజ్యలక్ష్మి. ఎంతో వేడుకగా బారసాల జరిపారు మహాడోహంలో ఆ బిడ్డ తలిదండ్రులు మహాబుపాల ఇంట్లో.

ఇంతలో అల్లునికి ఏదో ట్రైనింగ్ కొరకు విదేశాలు వెళ్ళవలసిన అవసరం రావడంతో రామభద్రయ్య కుమార్తెను మనుమడిని మళ్ళీ ఏడాదిపాటు తన వద్దనే వుంచుకొనడానికినిశ్చయించుకున్నాడు.

మనమనుని ఆటపాటలతో రామభద్రయ్యకు కాలక్షేపానికి కొరవ లేకుండా పోతూంది. ఇలా మళ్ళీ తొమ్మిదినెలలు గడుచుట మనవడు తప్పటడుగులు వేస్తూ చూపరులకు ముద్దు ముచ్చట కలిగించడం ఎంతైనా బాగుంది.

రేపా ఉన్నట్టుండి బాబాడు ఆ పసికందుకు జ్వరం వచ్చింది. ఆ వచ్చిన జ్వరం మళ్ళీ రెండురోజులు గడిచినా తగ్గుముఖం చూపలేదు.

పొరుగూరినుండి ఆయుర్వేద వైద్యా చార్యులవి తీసుకురాగా ఆయువేదో వాడి పరీక్ష చేయడం రెండువల్లటి ఉండలు మాయడం జరిగింది. ఇలా మళ్ళీ రెండురోజులు గడిచిపోయాయి. అంగాన పసిగుడ్డు హుషారుపడక్కు తెరుపకుండా మూలుగుతన్నాడు. మళ్ళీ రెండురోజులకు జ్వరం తగ్గుముఖం చూపించడం మొదలైంది. కాని కుడికాలు వేలుపై మోపనివ్వడం లేదు. అంతలో అదరా బాదరా అందరూ కంగారుపడి వెంటనేబండి కట్టించుకుని బస్తీకి తీసుకు వెళ్ళారు.

బస్తీలో పెద్ద డాక్టరు పరీక్ష చేసి ఆ పసికందుకుపోలియోవ్యాధి సోకిందని అర్థ కుశలైన్యం జరిపిన కారణంగా వ్యాధి ముదిరిందని, పోలియోతో చచ్చుబడ్డ కాలు తిరిగి వ్యవస్థత చేకూర్చుకోగలదని తమకుమమ్మ కలేదని చెప్పాడు. చూశారా! ఎంత ఉపద్రవం జరిగిందో! కాదు మరి నైచ్యం విషయంలో అందు బా టంటిపిల్లల జబ్బుల విషయంలో ఏ కారణంగానైనా బాగ్రత్త చూపించడంలో ఆలస్యం జరిగితే ఇటువంటి అవర్థాలు తప్పవు మరి.

పోలియోవ్యాధి అంటు జాడ్యాలలో ఒకటి. ఈ వ్యాధి క్రిమివైరసు తెగకు చెందినది.

పాథోజిక వంశ్యేమ దృష్ట్యా ఈవ్యాధిని గురించిన వివరాలు తెలుసుకోవడం మనకు ఎంతైనా అవసరమనిపిస్తుంది.

ఈ వ్యాధి ఏమయసువారినైనా బాధించవచ్చు. కాని ఎక్కువగా ఈ వ్యాధి చిన్న పిల్లలనే బాధిస్తుంది. ఈ వ్యాధికి లింగభేదం లేక పోయిన ఎక్కువగా మగపిల్లలకు సోకుతున్నట్లుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల వల్ల తెలుస్తుంది. ఈ వైరస్ ఒకరి నుండి మరొకరికి అతిశీఘ్రంగా ప్రయాణం చేయగలుగుతుంది. మనము తాగే నీటిద్వారా స్వభావసిద్ధంగా చంటిపిల్లలు ఒకరికొకరు అతి సన్నిహితంగా మెలగడం ద్వారా రోగక్రిములు ఒకరినుండి మరొకరికి అంటుకుంటాయి.

ఈ వ్యాధి ఒక్కో సమయంలో పదుగురిలో చాలామందిని ఒక్కుమ్మడిగా ఇబ్బంది పెట్టవచ్చు. రోగం తొలిదశలో విపరీతమైన తలనొప్పి, కొద్దిపాటి జ్వరం, కాళ్ళుచేతులలో నొప్పులు రోగిని అవహించవచ్చు. అంతేగాక గొంతునొప్పి, కళ్ళుపసంటలు, ముక్కువెంబడి నీళ్ళు కారడం లాంటి వికారాలు కూడా రోగిలో గమనించవచ్చు. మరికొంతమందిలో కాళ్ళుతలు, కడుపునొప్పి, విరేచనాలు గూడ సంభవం కూడవచ్చు. కాళ్ళు, చేతులు కండరాల నొప్పులవల్ల స్వాధీనం తప్పినట్లుండడం మరొక ముఖ్య విశేషం. ఒక్కో సమయంలోమాత్రం తనివర్ధనవస్థలంటిస్తుంది.

మొదట్లోనుంచి నీరు రక్త పరీక్షలు జరపడంద్వారా, రకరకాల రక్త పరీక్షల ద్వారా డాక్టర్లు రోగ నిర్ధారణ జరుపుతారు.

పోలియోవ్యాధి చికిత్సా ఫలితం రోగి జవసత్వాలను వ్యాధి తీవ్రతపై ఆధారపడియుంటుంది. కొన్ని సమయాల్లో వ్యాధి తీవ్రతవల్ల రోగి మరణించడం సంభవిస్తుంది. రోగ లక్షణాలను బట్టి డాక్టర్లు, శస్త్రి యం, విటమిన్లు ఇస్తూ ఫిజియోథెరపీ ఇంజక్షన్లు చేస్తూ అప్రమత్తతతో వైద్యం జరిపి రోగికి చాలా సందర్భాలలో పునర్జన్మ ప్రసాదించడం గమనించవచ్చు.

పుట్టిన ప్రతి బిడ్డకు నోటికొకమారు మూడుమార్లు చొప్పున మొదటి ఏడాది లోగా పోలియో నుండు ఇవ్వడం ఎంతైన అవసరం. అలాగే తిరిగి బడుపటికి బూస్టరు డోసు ఇవ్వడం గణనీయమే.

—డాక్టరు పి వి. సుబ్బారావు

అశ్రుధారనుండి ఆనందానికి

శిశువులకు బయో-సాల్ విద్యుతుల ఎంతటి కూర్పు!

పెరిగే పిల్లల జీర్ణ శక్తి సక్రమంగా నుండుటకు ఇంటి యందుండవలసిన ఔషధము.

అనేక సంవత్సరాలనుండి సమ్మిళితవాడబడుచున్న బయో-సాల్ పిల్లలందరికి శ్రేష్ఠమైనది.

బయో-సాల్ సువాసనావూరితం

బయో-సాల్®

గ్లైక్స్ మిక్చర్

జె అండ్ జె డిపేన్ లాబొరేటరీస్ (ప్రై) లిమిటెడ్ హైదరాబాద్ - ఇండియా

పొద్దుకూకింది. కల్లుపాకలో పొద్దు పొడిచింది.

వెలుతురు లేదు. చీకటి రాలేదు.

వీధి దీపాలు వెలగలేదు. గుడ్డి వెలుతురు. మూగచీకటి.

మూలన రాయిమీద మబ్బుడు. ఎత్తిన గళాను నోటిక్కరుసుకొనే వున్నాడు. దించలేదు.

మబ్బుడు ఎండుచేప. అయితే కడ్డి చేప! పిలిగి పడుస్తాడు. పిలిగి కూర్చుంటాడు. పిలిగి పడుకొంటాడు. పిలుగుడు లేందే మబ్బుడు లేడు. మబ్బుడంటే పిలుగుడు.

పొరాయి తాగిన మబ్బుడు యువకుడు. తాక్కపోతే ముసిలోడు.

కష్టంమీద కాళీ గళాను నేలమీద పెట్టాడు. చుట్టూ చీకటి పొరెత్తి పట్టు ముసిరింది.

మబ్బుడు మూణ్ణాళ్ల నుంచి కూడు ముట్టిన పాపాన పోలేదు. పానీ పుట్యనా పోలేదు.

కూడంటే పొరాయి.

పొరాయి తాగితే తిండితినడు. డబ్బు వుంటే పొరాయి తాగుతాడు. లేకపోతే పస్తు.

మబ్బుడి వంట్లో రక్తంలేదు. పొరాయి వుంది.

చికులు కాలున్నవారు. కమురుకంపు. మురుకులు, పక్కీలు, బస్తీలు నూనె కంపు. మసాలా వాసు, మసాలా బోరుగులు అమ్ముతున్నారు. దగ్గు వస్తుంది. ముడితే ఒటు.

మబ్బుడు తాగుతూ తినడు. అమృతం తాగుతూ విషం నంజుకోవటమా?

వీల్లేదు.

తాగకముందు తినటానికుంటే అది వుచ్చుకొని వచ్చి పొరాయి కొసుక్కొని తాగుతాడు. మబ్బుడు తాగుతాడు తినడు. తినటం మర్చిపోయి ఎంతకాలం అయిందో గుర్తులేదు.

పెళ్లాం బతికున్న రోజుల్లో తిన్నట్లు గుర్తు.

పుస్తె అమ్మి తాగిన రోజు తాను చావవలసింది, ఆమె చావునువలచింది.

అప్పొన్నంచి తింటే పొరాయి మాని వంత ఒట్టు!

'ఇంగో గళాను'

మబ్బుడు చెబితే పొరాయి కుర్రాడు డబ్బు అడిగాడు.

టేబులో చిల్లర బరువుగా వుంది. తీసి ఇచ్చాడు. పొసుకు వచ్చాడు.

'శుడి కీయ్యాలింత డబ్బేగ్గుంచి కొచ్చుంటుందబ్బా' అనిఆశ్చర్యపోయాడు. పొపం కుర్రాడు.

నిజమే మబ్బుడికి అమ్మటంతప్ప సంపాదించటం తెలియదు. అల్లుమ్మాడు, తాగాడు. పొలం అమ్మాలు, తాగాడు. తాళి అమ్మాడు, సరే తాగాడు. అమ్మ నానికి చివ్వి లేకపోతే అప్పు చేశాడు తాగాడు.

కష్టార్జితం తాగాడు.

ముష్టి దొరక్క మూణ్ణాళ నుంచి కూడు ఆపే. పొరాయి ముట్టలేదు.

ఖాళీ ఇంత చిల్లర జేబులో గలగల్లాడిందంటే గళాను కళకళ్లాడ్తుంటే!

తిక్క తలకెక్కిన ఒకడు మొలమీద పంచె జారిపోతన్నా పడిచిపోతన్నాడు.

ఒకమూల నిన్నగా, శ్రావ్యంగా అల్లాయి పదం అందుకొన్నాడు, తాగిన బైరాగి.

'ఎందుకురా యేడుపులేయ్, ఎదురు జబ్బేర్రిడ్!' మబ్బుడు కస్సుమన్నాడు.

'ఏవురదీ మబ్బరమన్నేమర సాములోర దణ్ణాలండీ.'

మబ్బుడు మళ్లీ మాట్లాడలేదు.అల్లాయి పదం ఆగలేదు.

వచ్చేవాళ్లు వస్తున్నారు. పోయేవాళ్లు పోతున్నారు.

ఏడుస్తూ వచ్చి నవ్వుతూ, నవ్వుతూ వచ్చి ఏడుస్తూ, ఏడుస్తూ వచ్చి ఇంకా ఏడుస్తూ, నవ్వుతూ వచ్చి ఇంకా నవ్వుతూ జనంపోతున్నారు.

మబ్బుడు పోలేదు. లేవలేదు. కదల్లేదు. వచ్చినప్పుడు ఎట్లా కూర్చున్నాడు! అట్లాగే కూర్చున్నాడు!

కదలికి అంతా గొంతులోపే! పొరాయి దిగుమతి అవుతూ వుంది.

ఇంత ద్రవపదార్థం కడుపులోకి దిగుబడి అయినా, వంట్లో తడిలేదు. చెమ్మ లేదు. ఎండిపోయిన కట్టె. వట్టికట్టె. ఎండు కడ్డీ చేప!

ఏమి అవుతుందీ పొరాయి?

ఆమధ్య దగ్గు వచ్చింది. ఉమ్మివేస్తే రక్తం వచ్చింది!

వంట్లో ఇనుక్కేని దాన్ని అక్కడుంచుట మెందుకని కక్కేశాడు.

తుమధ్య దగ్గు రాకుండా రక్తం వస్తూ ఉంది, గాలిలేకుండా వాసవచ్చి పట్టు. దానికంత సరదా అయితే దానిమ్మని రోడ్డుకి గళాసులు గళాసులు తక్కదాలం చేస్తున్నాడు.

ఉదాకా తలయాదు మబ్బుడి వంట్లోకి రక్తం చేర్చటానికి ఇష్టపడటం లేదు. ఉమ్మరక్తం అక్కడ ఉండటానికి అంగీకరించటం లేదు.

పొరాయి కుర్రాడు 'మబ్బా ఇంగ జాల్లేర అంటే 'ఏడికేవుల్లేపోర తేర' అని చిల్లర చేతిలో పెట్టాడు.

'ఏకేం పోయేకాలంరా!'.....గళాను తెచ్చి ముందు పెట్టాడు.

గుడ్డు మిటకరించి, వాలిక వాక్కుని, అంతా ఒక్క గుటకలో మింగి విషంతాగిన పరమటివుల్లా గొంతు పట్టుకొన్నాడు.

ఎదుట నిండా ఉన్న గళాను నోటి దగ్గరుంచుకొంటే తెల్లటి పొరాయి రంగు ఎర్రగా మారిపట్టు చీకటి కమ్ము గీటింది.

మబ్బుడు ఆశ్చర్యంగా గళాను గొంతు పట్టుకొని, దాని ఉపిరి పీలుస్తున్నట్టు ఒక్క గుటకలో పూర్తిగా తాగేసి కప్పుమింగిన పాములా కదలకుండా కూర్చున్నాడు.

కట్టపాక ఎవరికీ కనబడకుండా, కొందరికి కనబడుతూనే ఉంది. చింతల తోపులో దాక్కుంది.

కల్లుపాకలో వెలుతురు కిటికీమూసిన గదిలో వెలుతురులాగా చిన్నగా మన్నగా గుడ్డిగా కనబడుతూ వుంది.

కొక్కెర తెగులు తగిలిన కోడిమెడలాగా మెడ నిగిడ్చి చూస్తున్నాడు మబ్బుడు.

చిల్లర రోడ్డుమీద విరజిమ్ముతున్నారు. పిల్లలు బిచ్చగాళ్లు ఎగబడి ఎగబడి ఏరుకొంటున్నారు.

మబ్బుడు నందు చూచుకొని బొర బడ్డాడు.

హారతి పళ్లెంలో చిల్లరతో బిగిసిన పిడికిలి గాలిలోకి ఎగరటంతో నేలమీద చిల్లర వర్షిస్తుంది.

పక్కవాణ్ణి తన్ని, తోసి, రక్కగిల్లి, మబ్బుడు చిల్లర ఏరుకొన్నాడు. పైన రెండు, మూడు, అయిదు—పది పైసలా అర్థా చిల్లరే చిల్లర! బిళ్లలే బిళ్లలు! ఏరటం, జేబులో చేరటం ఏకకాలం!

ఈపిరిలేని మబ్బుడు అంత ఊపు చూపుతుంటే పక్కనున్న వాళ్లకి తట్టుకోవటం ప్రాణాపాయంగా అయింది.

పల్లె రోడ్డు దిగి డొంకలోకి మళ్లితే, వర్షించే పైసలు ఇసుకలో పడి దొరక్క కనబడకుండాపోతే, పల్లెం ఖాళీ అయి పోతే, జేబునిండిపోతే, మబ్బుడు కడుపు నిండినవాడు తేన్పులూ మోట్లు చూచి నట్టు చూశాడు.

ఇండుమేళం వినిపించింది. రోడ్డు పొడుగునా చిల్లరతోపాటు వినిపిస్తూ వూలుకనిపించాయి. అ రోడ్డున వచ్చిన మనుషులు కనిపించారు. వాళ్లలో కొందరి ఏడుపు వినిపించింది.

తీరాచూస్తే పల్లకీ మోసినట్లు పాడె మోస్తున్నారు.

ఎండ తగలకుండా గొడుగుపట్టారు. పల్లకాటికి పోతున్నారు. కాలకుండా దువ్వటి కప్పేటట్లున్నారు.

మబ్బుడు నవ్వాడు.

వచ్చి ఏ లోకాన ఉన్నాడో కాని ఖాళ్లకి బలికాడు అనుకొని. శవ ముఖం చూశాడు. తలమువ్వగా పూలరంగు రంగులుగా ముఖం తెల్లగా పల్లగా ఎండుకూ గొడుక్కా మారుతూ చిత్రంగా కనిపించింది.

పల్లకాటిలో శవం కాలితే, శవ ముఖం శవ చిత్రం ఎందుకనిపించదు!

కల్లుపాకలో మబ్బుడు నిండా ఉన్న గళాను నోటి దగ్గర పెట్టుకోగానే రంగు మారింది.

తెల్లగా పల్లగా పూలుగా ఎర్రగా పచ్చగా మన్నగా చిత్రంగా గళాను నవ్వింది.

నవ్విన గళాను పీక మలిమేస్తూ గొంతులో పోసేసుకున్నాడు.

గళాను ఖాళీగా వుంటే శవం లేచి కూర్చుంది, తలమువ్వగా పల్లగా తెల్లగా రంగ రంగులుగా ఉంది.

తోవు కీచతల మంచి పోతే రోడ్డు అటుపోతే మురుగు ఖురద రొమ్ము రోత! ముళ్లపొదలు, పిచ్చిచెట్లు!

వచ్చిన కుక్కలు ఈడ్చేసట్టువ్వారు వాసన. ఆగలేక్కుతులు కాలుతున్నాయి.

గదామలో శవం ప్రాణం తీయటానికి మబ్బుడు పొరాయి నింపాడు. శవం చావ లేదు. బ్రతికే వుంది. పైగా నవ్వుతూ వుంది. దెయ్యం!

తెల్ల దెయ్యం ఎర్రగా మారింది. చిల్లరంతా తీసి కుర్రాడి చేతిలో ఉంచాడు.

పెద్ద లోటా నిండా పొరాయి ఇచ్చాడు కుర్రాడు. దానికి రంగూ రుచీ వాసనా అంటవు లేవు.

చిత్రం! మబ్బుడికి చెమట పడుతూ వుంది. కొక్కా తీయనూ తీశాడు, తుడవనూ తుడిచాడు. ఎక్కడ పెట్టాడో మర్చిపోయాడు.

లోటా నోటిక్కర్చుకొని గుటకా గుటకకీ, గాలికడితే ఉబ్బే సైకిల్ ట్యూబ్‌లాగా, పలిగి నిలబడసాగాడు మబ్బుడు. లోటా కాళీ అయ్యేసరికి నిటారుగా నిలబడ్డాడు.

ఎవర్నీ అడక్కుండా వచ్చిన మబ్బుడు ఎవరికి చెప్పకుండా బయలుదేరాడు. కట్టు పంచె అడ్డంపడితే జారి తొక్కాడు. ఎట్లా పుట్టాడో, అట్లా పోతున్నాడు.

ఇటు [illegible] లేదు. మబ్బు తొక్కాడు. ముళ్లపొదలు చిన్న ప్రాంతాలు దెయ్యమువి న్నాయి.

తెల్లవారింది.

కాకులూ గద్దలూ, చిల్లరి ఏరుకొంటున్న వాళ్ళలాగా అరుస్తున్నాయి. కరుస్తున్నాయి ఎగిరుతున్నాయి.

—'కొలకలూరి

రసిక భిక్షకులు

దేవయ్య దానధర్మాలు చిరకాలంగా చేస్తున్నాడు. చేస్తే పేరు వస్తుందని ఆతడి నమ్మకం. అంతఃపురపు పూర్వీకులు ఇచ్చిన ఆస్తిలోంచి, కలిసి వచ్చిన ఆదాయం వుంచి దానాలు చేస్తున్నాడు.

ఉదయమే కాలకృత్యాలు తీర్చుకుని, పీఠాది పెండెకాట్ దాల్చి, అవసరమైనప్పుడు క్రీగంట అన్నీ చూడడానికి వీలుగా కళ్ళు మూసుకుని జపధ్యానంలో కూర్చుంటాడు. భిక్షకులు భక్తి ప్రపత్తులతో ముష్టి వేయించుకునే తూడుంటారు.

దేవయ్య భార్య భారీ పనిషి. పెద్ద చేతులు. ఆమె ముష్టి వేస్తే ఎక్కువ గింజలు లలిస్తాయు బిచ్చగాళ్ళకు. దేవయ్యకు ఆవి చేతులు పెద్దవిగా ఉండడం కొంచెం ఆనేదవ కలిగిస్తూనే ఉండేది. అంతా దానం ధర్మం....!

దేవయ్యకు ఒక్కడే కొడుకు. వానికి పెళ్లి చేశారు. కోడలు భారీ పనిషికాదు. పిట్ట పలే, లక్కచిటి పలే ఉంటుంది. దాని చేతలూ చిన్నవే. కోడలే బిచ్చం వేస్తూ ఉంటే ఖర్చు తగ్గుతుంది అని గ్రహించుకున్నాడు దేవయ్య.

"నువ్వు చాలాకాలం బిచ్చాలు వేశావు. ఇక ఆ పని కోడలుకు అప్పగించు" అని ఆదేశించాడు భార్యని.

కోడలే బిచ్చం వేస్తోంది, ఆ చిన్నారి చేతులతో.

కానీ బిచ్చగాళ్ళు ఎక్కువైనారు! బిచ్చగాళ్ళలో యువకులూ ఎక్కువైనారు!

దీనినే "న్యూసెన్స్ ముష్టి వ్యాయం" అంటారు. (న్యూసెన్సుకోడలు; ముష్టి—పిడికిలి.)

పెద్దల మాట నమ్మాలి

ఒకడికి ఒక గాడిదుంది. వాడికి పెద్ద తెల్ల గడ్డమూ ఉంది. వాడు గాడిదచేత బోలెడు పనులు చేయించుకుంటూ ఉంటాడు. ఈళ్ళో అనేకులు, అట్లా గాడిదల సేవను నమ్ముకుని జీవిస్తున్న వారే.

ఒకనాడు వాడిని మరొకడు "నీ గాడిదను ఇవ్వాలకు ఇవ్వు. కొద్ది పని ఉంది. కాగానే నీ గాడిదను నీకు వదిలింగా ఇచ్చివేస్తాను." అని అడిగాడు ఉదయమే.

"తెల్ల వారకి మునుపే ఒకడు అడగగా గాడిదను ఇచ్చాను. నేడంతా అది వాడి పనిలోనే ఉంటుంది" అని చెప్పుకున్నాడు, తెల్ల గడ్డం నిమురుకుంటూ.

ఇంతలో దొడ్లోని గాడిద "నేను ఉన్నాను ఇక్కడే" అన్నట్లుగా ఒంగ పెట్టింది.

"అది ఉన్నానంటుంటే——" అని తెల్లబోయాడు ఎరువుకై వచ్చినవాడు.

"నా గడ్డం తెల్లపడింది. ఇంత పెద్ద వాణ్ణి నేను చెప్పే నమ్మక, గాడిద చెప్పే నమ్మడంటివిటి?" అనిచిరాట్లు పెట్టాడు గాడిద ఆసామి.

సుభాషిత రత్నావళి

సత్యం బ్రూయాత్ప్రియం బ్రూయా
న్న బ్రూయా త్సత్యమ ప్రియమ్,
ప్రియంచ నా నృతం బ్రూయా
దేష ధర్మ స్సనాతనః.

అనది చిన్నట్లు, చూచింది చూచినట్లు చెప్పడమే సత్యం. అలాంటి సత్యాన్నే ఎప్పుడూ చెప్పాలి. అవతివారి మనస్సు కవిపెట్టి, దానికి తగినట్లుగా చెప్పే ప్రియం. అలాంటి ప్రియమైన మాటలే పలకాలి. సత్యమే అయినా అప్రియం పలుకరాదు. ప్రియమైనా అసత్యం పలకరాదు. అదే అనాదిగా మన్నన ధర్మం.

హీనాంగా నతి రిక్తాంగాన్
విద్యా హీనాన్ వయోధికాన్,
రూపద్రవ్య విహీనాంశ్చ
జాతి హీనాంశ్చ నాక్షిపేత్.

అంగహీనులనూ, అధికాంగులనూ, వయస్సు, నుల్పిన వారినీ, రూపహీనులనూ ధనం లేక దరిద్రం అనుభవిస్తున్న వారినీ, జాతిహీనులనూ ఎప్పుడూ ఆక్షేపించరాదు.

—వెంకటాచ

పిల్లలాగానే మీ పైర్లుకూడా ఆరోగ్యంగా పెరగాలంటే సరియైన పోషణ అవసరం. అందుకే నత్రజని, భాస్వరం, పోటాష్‌లను తగిన మోతాదులో పంటలకు వేయాలి. విజయ్ కాంప్లెక్స్,విజయ్ యూరియాలను ఎన్నుకోండి. ఆంధ్రప్రదేశ్‌లోని తేలిక భూముల్లో పండించే వరి, చెఱకు పంటలకు నత్రజని, భాస్వరం, పోటాష్‌లను సరియైన పాళ్ళలో కలిపిన ఎరువులు అవసరం. ఈ పైర్లకు అవసరమైన విధంగా తయారు చేసిన విజయ్ 17-17-17 వాడి ఎక్కువ లాభాలు పొందండి.

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులు ఆసియాలో పెద్దది, అధునాతనమైన వాటిలో ఒకటైన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో తయారవుతున్నాయి.

విజయ్ ఎరువులగురించి పూర్తి వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

వీరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ
హైదరాబాద్ - 500 028

VIJAY MADRAS FERTILIZERS